791) శ్రీ

ప॥ నేనెందువోయె తానెందువోయీా। రానీలే రానీలే రానీలే॥

చ॥ మీనైన నాటి తన మిడుకెల్ల దిగవలె। కానీలే కానీలే కానీలే॥

చ॥ తలచూపేనాటి తలపెల్ల దిగవలె। తలచనీ తలచనీ తలచనీవే॥

చ॥ కిరియైననాటి తన కిటుకెల్లదిగవలె। తిరుగనీ తిరుగనీ తిరుగనీవే॥

చ॥ హరియైననాటి అదటెల్ల దిగవలె। జరగనీ జరగనీ జరగనీవే॥

చ॥ వడుగైననాటి(తన) వస విడువంగవలె। తడవకు తడవకు తడవకువే॥

చ॥ కలుషించే నాటి కడమెల్ల దిగవలె। అలుగనీ అలుగనీ అలుగనీవే॥

చ॥ సతిబాసేనాటి చలమెల్ల దిగవలె। తతిగానీ తతిగానీ తతిగానీవే॥

చ॥ ముసలైన నాటి మునుపెల్ల దిగవలె। విసుగనీ విసుగనీ విసుగనీవే॥

చ॥ మానైననాటి (తన) మదమెల్ల దిగవలె। పోనీవే పోనీవే పోనీవే॥

చ॥ కలికైన నాటి గజరెల్ల దిగవలె। చెలగనీ చెలగనీ చెలగనీవే॥

చ॥ వేడుకతో నాటి వేంకటపతి నన్ను। కూడనీ కూడనీ కూడనీవే॥